# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

సోమవారం
22.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190




## నేనే వస్తున్నా..

# తోలు తీస్తా

- ♦ఇవాల్టిదాకా కథ వేరు..రేపట్నించి వేరు
- ♦కాంగ్రెస్ సర్కార్‌కి కేసీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ అధినేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి మౌనంగా ఉన్నానని.. ఇక తప్పనిసరి పరిస్థితి అని బయల్దేరానని తెలిపారు. అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని ఎండగడతానని పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతామని తెలిపారు. వాటికి తానే స్వయంగా హాజరవుతానని తెలిపారు. ప్రజాక్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గంతో కేసీఆర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు.


10

- రెండేళ్లు మౌనంగా ఉన్నా.. తప్పని పరిస్థితుల్లో బయలుదేరా
- కేంద్ర,రాష్ట్రాలను ఎండగడతా
- పాలమూరు,రంగారెడ్డి,నల్లగొండ జిల్లాలో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం
- వాటికి నేనే స్వయంగా హాజరవుతా
- ప్రజాక్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- తెలంగాణ కోసం ఎవరితోనైనా కొట్లాడతా

# నీళ్ల కోసం.. కేసీఆర్ పోరుయాత్ర

త్వరలో జిల్లా నేతలతో అధినేత కేసీఆర్ మీటింగ్

10



# గాదె ఇన్నయ్య అరెస్టు



- ఉపా చట్టం కింద ఆయనపై కేసు చేసిన ఎన్ఐఏ
- మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తిచేస్తున్నందుకు అదుపులోకి తీసుకున్న ఎన్ఐఎ

**జనగామ :** సామాజిక ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య అరెస్టయ్యారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తిచేస్తున్నందుకు ఎన్ఐఏ అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండల కేంద్రంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి నాలుగు వాహనాల్లో వెళ్లిన ఎన్ఐఏ అధికారులు.. ఆయన్ను అరెస్టు చేశారు. ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియలకు గాదె ఇన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. ప్రజలను ప్రేరేపించారనే ఆరోపణలతో గాదె ఇన్నయ్యను అరెస్టు చేశారు. ఉపా చట్టం కింద ఆయనపై కేసు నమోదు చేశారు.

# అసెంబ్లీకి రా...చర్చిద్దాం

## కేసీఆర్ విమర్శలపై రేవంత్ సవాల్

- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అధిక జలదోపిడీ
- మూడు జిల్లాలకు మరణ శాసనం రాసిందే కేసీఆర్
- కేసీఆర్ ఆర్థిక ఉగ్రవాది..రాష్ట్ర ఆర్థిక స్థితిని కుప్పకూల్చారు
- కేసీఆర్ పోవాలని కోరుకుంటున్నదే కేటీఆర్, హరీష్ రావు
- కేసీఆర్ చావును నేనెందుకు కోరుకుంటా?

రాష్ట్రంలోని నదీ జలాలపై చర్చిద్దామని.. అందుకోసం అసెంబ్లీకి రావాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అత్యధికంగా జల దోపిడి జరిగిందని ఆయన విమర్శించారు. మూడు జిల్లాలకు మరణ శాసనం రాసిం దే కేసీఆర్ అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు - రంగారెడ్డికి జూరాల నుంచి నీటిని తీసుకుంటే మన హక్కులు మనకు ఉండేవని ఆయన పేర్కొన్నారు.ఆదివారం తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ఎల్పీ సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పలు విమర్శలు సంధించారు. కేసీఆర్ వ్యాఖ్యలపై మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లకు అమ్ముడుపోయి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించారంటూ కేసీఆర్‌పై మండిపడ్డారు. 2026, జనవరి 02వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నదీ జలాల నిజాలపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

11



# రాజీయే రాజమార్గం..

**లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**

**వాస్తవం : వేములవాడ**


లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని, రాజీయే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా వేములవాడ కోర్టులో ఆదివారం రాజీ కుదుర్చుకున్న కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.... ఏళ్ల తరబడి కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వృథా చేయకుండా, ఇబ్బంది పడకుండా రాజీ కుదుర్చుకునే కేసులను పరిష్కరించుకొని ప్రశాంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి,




సీనియర్ జూనియర్ సివిల్ కోర్టు ఏపీపీలు అవధూత రజనీకాంత్, పెద్ది విక్రాంత్, లోక్ అదాలత్ సభ్యులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22 న ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు.

# మురికి కాలువల పక్కన
# తాగునీటి యుద్ధం

**తీరని కాలనీ వాసుల వ్యథ**

**వాస్తవం, తుంగతుర్తి:**

తెలంగాణలో ఇంటింటికి నల్లా నీరు అందుతోందని సంబరపడుతున్న వేళ.. మా వెంపటి ఎస్సీ కాలనీలో మాత్రం దృశ్యం మరోలా ఉంది. పక్కనే ఉన్న మురికి కాలువ.. దాని పక్కనే తాగునీటి నల్లా.. ఆ నీటిని పట్టుకోవడానికి గంటల తరబడి నిలబడుతున్న మహిళలు. ఇది వెంపటి కొత్త ఎస్సీ కాలనీలో నిత్యం కనిపిస్తున్న దయనీయ స్థితి. తరాలు మారుతున్నా ఇక్కడి తలరాత మాత్రం మారలేదు. చిన్న చిన్న పల్లెల్లో సైతం మిషన్ భగీరథ నీళ్లు వస్తుంటే, మా కాలనీలో మాత్రం ఇంకా రోడ్డు మీద పడిగాపులు తప్పడం లేదు. అయితే, ఈసారి కొత్తగా ఎన్నికైన సర్పంచ్ తప్పెట్ల ఎల్లయ్య ఇదే కాలనీకి చెందిన బిడ్డ కావడంతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. చిన్ననాటి నుండి ఇదే నీటి కష్టాన్ని చూస్తూ పెరిగిన ఎల్లయ్య, ఇప్పుడు సర్పంచ్‌గా బాధ్యతలు చేపడుతుండటంతో, ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి సంతకం మా నీటి సమస్య పరిష్కారం మీదే చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. తమ కష్టం తెలిసినోడు గద్దె ఎక్కాడు కాబట్టి, తమ దాహం తీరుస్తాడని గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.

**తరాలు మారినా**

**తలరాత మారలే!**

**కొండగడుపుల ఉమేష్**



మా కాలనీలో తాగునీటి సమస్య ఈనాటిది కాదు. నేను నా చిన్నతనం నుండి చూస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నాయి, నాయకులు మారుతున్నారు కానీ మా కాలనీలో నీటి కష్టాలు మాత్రం అలాగే ఉన్నాయి. రోడ్డుపై, మురికి కాలువల పక్కన నిలబడి నీళ్లు పట్టు కోవాలంటేనే మాకు అవమానంగా, బాధగా ఉంది. ఆత్మగౌరవాన్ని చంపుకుని బిందెడు నీళ్ల కోసం యుద్ధం చేస్తు న్నాం. పక్క ఊర్లలో ఇంటింటికి నీళ్లు వస్తుంటే, మా దరిద్రమేంటో మాకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా మా గోస వినాలి.

**మా కష్టం తెలిసినోడే**

**సర్పంచ్ అయ్యాడు..**

**సుంకరి శ్రీను**



"నూతనంగా సర్పంచిగా ఎన్నికైన తప్పట్ల ఎల్లయ్య మా కాలనీ వాసులే కావడం మా అదృష్టం. తను కూడా చిన్ననాటి నుండి ఈ సమస్యను చూసి, ఈ నీటి బాధను అనుభవించిన వ్యక్తి. కాబట్టి ఆయనకు మా బాధ కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. రేపు ఆయన ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, మా కాలనీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా మొదటి నిర్ణయం తీసుకుంటారని, మా ఇంటింటికి నల్లా వేయిస్తారని కాలనీ ప్రజల తరఫున ఆశిస్తున్నాం."



మురికి కాలువలో నీళ్లు పట్టుకుంటున్న దృశ్యం

" వెంపటి కొత్త ఎస్సీ కాలనీలోని దృశ్యాలు గుండెను పిండేస్తున్నాయి. రోడ్డు మీ ద ఉన్న నల్లాల వద్ద, మురికి కాలువల పక్కన బిందెలతో మహిళలు పడుతున్న పాట్లు చూస్తుంటే.. అభివృద్ధి ఇంకా ఇక్కడికి రాలేదనిపిస్తోంది. మన కష్టం తెలిసిన మన బిడ్డ, నూతన సర్పంచ్ తప్పెట్ల ఎల్లయ్య ఈ సమస్యను రూపు మాపి, కాలనీ ప్రజల దాహార్తిని తీరుస్తారని, ఆ నీటి కష్టాలకు శాశ్వత పరిష్కా రం చూపుతారని ఆశిద్దాం."



**ఇందిరమ్మ గృహాలతో**

# పేదల కల సాకారం



**వాస్తవం: వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ గృహంతో పేదల కల సాకారం అవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెల్లడించారు. వేములవాడ పట్టణంలోని బాలనగర్‌లో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుకలో ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని, ప్రతి కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# లేఖ సాహిత్యసేవా రత్న అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్టు

## కవి మోటూరి నారాయణరావు

వాస్తవం : శేర్లింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ జర్నలిస్ట్ , కవి రచయిత మోటూరి నారాయణరావుకు లేఖ సాహిత్య రత్న అవార్డు పురస్కారం లభించింది . నగరంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ సంస్థ ప్రాంగణంలో జరిగిన లేఖ అన్యువల్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో సమాజ సేవకులు, సాహితీ వేత్తలకు అవార్డుల ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యులు ,ఆల్ ఇండియా శిష్టకరణ సంఘం అధ్యక్షులు డివీ కృష్ణారావు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అగ్రనాయకులు పోలు హమంతి ఉమామహేశ్వరరావు, అక్కుమహంతి రాజా, ఇతర రాష్ట్రాల నాయకులు, లేఖ టీ ప్రతినిధులు జేవీ చంద్రబాబు, మంత్రి నరసింహా రావు, ఎస్.నరహరినాధ్, దశమంత్రి నరేశ్, ప్రముఖ సాహితీ వేత్తలు శేఖరమంత్రి, సదాశివుని లక్ష్మణ రావు సమక్షంలో సాహితీ చైతన్య కిరణాలు వ్యవస్థాపక అధ్యక్షులు బోగెల ఉమా కవి చేతుల మీదుగా మోటూరి నారాయణరావు లేఖ సాహిత్య సేవారత్న అవార్డును అందుకున్నారు. ఈ




సందర్భంగా కవి,జర్నలిస్ట్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. రెండున్నర దశాబ్దాల పాత్రికేయ జీవితంలోనూ, సాహిత్య , సామాజిక సేవలు చేయటం లోనూ తనకు ఆత్మ సంతృప్తి ఉందన్నారు. కలం కేవలం కాసుల కోసమే కాకుండా సమాజాన్ని చైతన్యవంతం చేయటానికి ఉపయోగపడాలన్నారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, శేరిలింగంపల్లి రచయితల సంఘం, ఎస్ వీ ఫౌండేషన్ వంటి సామాజిక, సాహిత్య సంస్థల . ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా తానా వంటి సంస్థలు, లేఖ పత్రిక వంటి సంస్థల ద్వారా సాహిత్య సేవా రత్న అవార్డును అందుకోవడం సుకృతంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. తన సాహిత్య సేవలకు గుర్తింపుగా సాహిత్య సేవా రత్న అవార్డును అందించిన లేఖ టీం కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సబబేనా



## ఒంటెద్దు పోకడ జాతీయ పార్టీకి తగునా

వాస్తవం : రామకృష్ణాపూర్

టీపీసీసీ కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకత్వం లో.. మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీగ్యారంటీ పథకం.. బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్ర లో భాగంగా గాంధీ పేరు తొలగించి వికసిత్ భారత్ జి రాం జీ అనే పేరు తో మారుస్తూ పార్లమెంట్ లో బిల్ పాస్ చేయడం జరిగింది దీనిని నిరసిస్తూ దేశ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేయడం జరిగింది. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు రైతులు కార్మికులు సరైన పనిలేక పస్తులు పడుతున్న సమయంలో ఈ యొక్క గ్యారంటీ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.. గాంధీ జి గొప్పతనాన్ని నీరుగార్చే విదంగా బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుంది.. వెంటనే పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బిల్లును వాపస్ తీసుకొనే దాక ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిక చేయడం జరిగింది..ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,గాండ్ల సమ్మన్న,అజిత్ సార్, వడ్నాల శీను, డీకొండ శ్యామ్ గౌడ్,గోపు రాజ్యం, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మోకానపల్లి రామకృష్ణ,ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు రామ్ సాయి,మల్యాల బాలకృష్ణ, కిట్టు, జంగం కల, పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలు ముఖ్యం

## శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

వాస్తవం : శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో స్థానిక పేద ప్రజల అభ్యున్నతికి బాటలు వేస్తూ.. మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ శ్రీమతి రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించినటి వంటి అంబేద్కర్ భవనంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి తన సొంత ఖర్చులతో అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ కమిటి మరియు గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ లను (ఆట వస్తువులను) పంపిణి చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలు, చదువు రెండింటికీ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని అన్నారు.నిరంతరం శ్రమిస్తే విజయం ఉందని తెలిపారు. ఇవి శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంచడమే కాకుండా, జట్టుగా పనిచేయడం క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు ఓటమిని అంగీకరించి గెలుపు కోసం ప్రయత్నించే తత్వాన్ని నేర్పుతాయని అన్నారు.క్రీడలను ప్రోత్సహించేందుకు నా వంతు సహకారంగా స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ భవనం అభివృద్ధిలో భాగంగా కమిటి సభ్యులకు ఇచ్చిన మాటప్రకారం తన సొంత ఖర్చులతో ప్రహరీ గోడ, బాత్ రూమ్ మరియు పలు అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.గోపినగర్, నెహ్రూనగర్




మరియు పరిసర ప్రాంత పెద ప్రజలను దృష్టిలో పెట్టుకుని శుభాకార్యలు మరియు తదితర కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా ఎమ్మెల్యే సహకారంతో మల్టీ పర్పస్ కమిటి హాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్థానికవాసులు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, గఫుర్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, లింగంపల్లి విలేజ్ ప్రెసిడెంట్ రవి యాదవ్, బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్, అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, సలహాదారులు నరసింహా, ముసలయ్య, ట్రెజరర్ సందీప్, జాయింట్ సెక్రటరీ పి ప్రవీణ్, వెంకటేష్, దస్తగిర్, సైదులు యాదవ్, ఆనంద్, ఏజాజ్, యేసు, గండయ్య, సాయినాథ్, సందీప్, రాములు, తుకారామ్, దేవప్రసాద్, మహిళలు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.






# బీసీ గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు సన్మానం

## బీసీల గెలుపు చారిత్రాత్మకం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు

వాస్తవం : వేములవాడ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్‌లు, వార్డ్ సభ్యులను వేములవాడ మండలం అగ్రహారం శ్రీ కన్వెన్షన్ లో ఆదివారం ఘన సన్మానించారు.ఈ సందర్భంగా మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ ...రాజన్న సిరిసిల్లా జిల్లా వ్యాప్తంగా ఉన్న 113 జనరల్ రిజర్వేషన్, గ్రామ పంచాయతీలలో 63 బీసీ సర్పంచ్ లు గెలుపొందడం చారిత్రాత్మకమని అన్నారు. అంటే 75 శాతం కంటే ఎక్కువగా బీసీలు విజయం సాధించడం ద్వారా జిల్లా వ్యాప్తంగా బీసీల రాజకీయ సత్తా మరోసారి రుజువైందని స్పష్టం చేశారు.ఇది బీసీ సమాజ ఐక్యతకు, చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ



ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యతను కొనసాగించి మరింత ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చారు.బీసీలు రాజకీయంగా, సామాజికంగా ముందుకు రావాల్సిన సమయం ఇదేనని పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, మహిళా కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో రైస్ మిల్ సీజ్

## అధికారుల తనిఖీలలో వెలుగుచూసిన లోపాలు
## లోకల్ మిల్లర్‌కు హ్యాండ్ ఓవర్



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణ శివారు కోనాయిపల్లి రోడ్డులో శ్రీ ఆంజనేయ రైస్ మిల్ ట్రేడర్స్ పై అధికారులు ఆదివారం దాడి చేసి సీజ్ చర్యలు చేపట్టారు. డిఎస్ఓ, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్, డిప్యూటీ తహసీల్దార్ సంయుక్తంగా రైస్ మిల్లును తనిఖీ చేయగా పలు లోపాలు వెలుగులోకి వచ్చాయి. గత ఖరీఫ్ సీజన్‌లో ఈ మిల్లుకు కేటాయించిన 22 క్వింటాళ్ల ధాన్యానికి సంబంధించి ఇప్పటివరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ గానీ, సివిల్ సప్లై రైస్ గానీ ప్రభుత్వానికి అప్పగించలేదని అధికారులు గుర్తించారు. ఈ విషయమై గతంలోనే మిల్లర్‌కు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందన లేకపోవడం గమనార్హం. తనిఖీ సమయంలో రైస్ మిల్లులో గానీ, మిల్లు ప్రాంగణంలో గానీ ఎలాంటి బాధ్యత వహించే వ్యక్తులు లేకపోవడం అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. మిల్లుకు సంబంధించిన భాగస్వాముల మధ్య విభేదాలు ఉన్నాయని సమాచారం ఉన్నప్పటికీ దీనిపై సరైన వివరణ ఎవరూ ఇవ్వలేదని అధికారులు తెలిపారు. మిల్లులో లెక్కలు పరిశీలించగా ఉండవలసిన 55,340 బస్తాలకు గానూ కేవలం 34,493 బస్తాలే ఉన్నట్లు గుర్తించారు. మిగతా బస్తాలపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో కస్టమ్ మిల్లింగ్ ఆర్డర్ %-% 2015 చట్టం ప్రకారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మిల్లులో ఉన్న ధాన్యం, బస్తాలను స్వాధీనం చేసుకొని తదుపరి వినియోగం జరగకుండా సీజ్ చేసి, లోకల్ మిల్లర్‌కు హ్యాండ్ ఓవర్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసి, చట్టరీత్యా తదుపరి చర్యల కోసం కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ఘటన వేములవాడ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

# 108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం

## పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన మహిళ



వాస్తవం : రుద్రంగి

108 అంబులెన్స్ సిబ్బంది ఒక గర్భిణీకి అంబులెన్స్ లోనే సురక్షితంగా ప్రసవం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. రుద్రంగి మండలం తుక్కయ్య తండ గ్రామానికి చెందిన జి కల్యాణి (23) కి ఆదివారం ప్రసవ వేదన మొదలైంది. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. అంబులెన్స్ వెంటనే అక్కడికి చేరుకుని బాధితురాలిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే నొప్పులు అధికమయ్యాయి. పరిస్థితిని గమనించిన ఈఎంటి మర్రి ప్రశాంత్, పైలెట్ తోట నరేందర్ చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్ లోనే ప్రసవం చేశారు. కల్యాణి కి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లిని, బిడ్డను మెరుగైన వైద్యం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేశారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. సమయానికి స్పందించి పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు పురుడు పోసిన 108 సిబ్బంది కిబాధితురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# నేడే కొలువుదీరనున్న గ్రామ పంచాయతీ పాలకవర్గాలు




వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడు విడతలతో గ్రామపంచాయతీ సర్పంచ్, రూప సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలో గ్రామపంచాయతీ పాలకవర్గాలు సోమవారం కొలువుదీరనున్నాయి. గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ప్రత్యేక అధికారులను నియమించారు. జిల్లాలోని గ్రామ గ్రామాన గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నూతనంగా ఎంపికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారానికి ప్రజలందరూ హాజరు అయ్యేలా ప్రచారం చేసుకుంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గొడవలకు తావు లేకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి నిర్వహించేందుకు పండుగ వాతావరణం నెలకొనేలా ఏర్పాటు చేసుకుంటున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులకు ఆహ్వానించారు.

# ఫిట్ ఇండియాలో సైక్లింగ్





వాస్తవం : సిరిసిల్ల

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా మిషన్ లో భాగంగా ఆదివారం ఆన్ సైకిల్ ప్రోగ్రామ్ లో సిరిసిల్ల మినీ స్టేడియం నుండి రాజీవ్ నగర్ బైపాస్ రోడ్డు వరకు అక్కడినుండి తిరిగి మినీ స్టేడియం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ రాందాస్ గారు పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఖేలో ఇండియా సెంటర్ సంబంధించిన కోచ్ లు, కబడ్డీ బాయ్స్, అందరు మినీ స్టేడియం సిబ్బంది తరలివచ్చి పాల్గొని విజయవంతం చేశారు.

# మన చెరువు మన బాధ్యత



వాస్తవం : శేర్లింగంపల్లి

మియాపూర్ గుర్నాథ్ చెరువులో స్వచ్ఛంద సేవకుల పర్యావరణ సేవ పూర్తిగా చెత్తతో నిండిపోయిన వినాయక నిమర్జను కొలనును పూర్తిగా శుభ్రపరచారు మరియు చెరువులో అందరు వ్యక్తులు తీసిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి చెరువు చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి దాదాపు 40 మొక్కలను నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల నివసించే ప్రజలు కొందరు పూజా సామాన్లు చెత్తాచెదారం లాంటివి వేస్తున్నారని వారికి అవగాహన కల్పించడానికి గతవారం ప్రదర్శన కూడా చేశాం అయినప్పటికీ ప్రజల్లో మార్పు రావాల్సినటువంటి అవసరం ఉంది స్థానిక కాలనీ అపార్ట్మెంట్ వాసులకు చెరువుల్లో గానే చెరువు పరిసర ప్రాంతాల్లో చెత్త గాని ఎలాంటి ప్లాస్టిక్ ఐటమ్స్ పర్యావరణాన్ని హానీ చేసే వాటిని వెయ్యకూడదని వాలంటరీలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ వాసులు చెరువు పరిసర ప్రాంతాల్లో ఉంటున్న అపార్ట్మెంట్ కాలనీవాసులు దాదాపు 60 మంది స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం




## సావిత్రిబాయి పూలేకు నివాళి
## సర్వీస్ ఉద్యోగులకు 'టెట్' సరికాదు
## పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి
## మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

వాస్తవం : తుంగతుర్తి

ప్రభుత్వ విద్య బలోపేతానికి, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు అవసరమని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం తుంగతుర్తిలో జరిగిన యుటిఎఫ్ (UTF) మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఇప్పుడు 'ఉపాధ్యాయ అర్హత పరీక్ష' (టెట్) నిర్వహించడం సహేతుకం కాదన్నారు. వెంటనే 'వేతన సవరణ కమిటీ' (పీఆర్సీ) నివేదికను బహిర్గతం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పింఛనుదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు, 'భవిష్య నిధి' (జీపీఎఫ్) సొమ్ము, 5 విడతల 'కరువు భత్యాలు' (డీఏ) వెంటనే విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాములు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య, మల్లెపాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం



వాస్తవం : మాడుగులపల్లి ప్రతినిధి

మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు ఇటికల జాన్ రెడ్డి  ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన వార్డు మెంబర్ల సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది వారిలో మద్రి కలమ్మ, ఎలుగూరి కోటేష్,గోగుల మౌనిక,తవిటి సరిత, ఎం శివాని, కోల శ్రీకాంత్, పొరెడ్డి భగవంత్ రెడ్డి, ఏడుగురు వార్డు మెంబర్లకు సన్మానం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగిరెడ్డి జిల్లా కోశాధికారి కన్మంత రెడ్డి హనుమంత రెడ్డి  ముఖ్య అతిథులుగా పాల్గొనడం  జరిగింది వారు గెలుపొందిన వార్డు మెంబర్లకి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి నిధులు సమకూరుతాయని వచ్చే నిధులను సర్పంచులు ఉపసర్పంచ్లు అధికారం అన్నది చెప్పి విచ్చలవిడిగా దుర్వినియోగానికి ఉపయోగించకుండా సద్వినియోగానికి ఉపయోగపడే విధంగా ఖర్చులు చేయించే విధంగా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ బొమ్మకంటి నరసింహ బీజేవైఎం జిల్లా నాయకులు కడియం సైదులు మండల నాయకులు పల్నాటి రామిరెడ్డి పోరెడ్డి సత్యనారాయణ గుడుగుంట్ల శ్రీను  సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు ఆకిటి గిరి నక్క ప్రశాంత్ మద్రి నాగరాజు సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో మోడర్న్ కబడ్డీ జిల్లా స్థాయి సెలెక్షన్స్ విజయవంతం

వాస్తవం : వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా మోడర్న్ కబడ్డీ జిల్లా స్థాయి సెలెక్షన్స్ లను వేములవాడ మండలం హనుమాజిపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హనుమాజిపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, వార్డు సభ్యులు కార్తీక్, జంకె లావణ్య, మల్లేశం హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మోడర్న్ కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల సురేష్, కార్యవర్గ సభ్యులు విక్కుర్తి అంజయ్య, సందేల నరేష్, చిలుక ప్రభాకర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయి సెలెక్షన్స్ సందర్భంగా హనుమాజిపేట గ్రామ సర్పంచ్ జంకె మధు అమ్మ జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన




క్రీడాకారులకు రూ. 10 వేలు విలువ గల జెర్సీలను అందజేశారు. ఈ జిల్లా స్థాయి సెలెక్షన్స్‌లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26 నుండి ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి మోడర్న్ కబడ్డీ క్రీడా పోటీలలో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల సురేష్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



## పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్

వాస్తవం : సిరిసిల్ల

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్చివేయడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ,పీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సిరిసిల్లలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ చిత్రపటాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ,మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, ఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్,బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్,టౌన్ ప్రెసిడెంట్,గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దౌర్జన్యం



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

పేదల భూములను అక్రమంగా ఆక్రమించి గత కొన్నేళ్లుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్..మండలంలోని ఆదివార్ పేట శివారు సర్వే నెం 76/4లో గల దాదాపు 7ఎకరాల భూమి పట్టణంలోని  బోగే రాజయ్య, మధునయ్యలకు చెందింది కాగా అధికారం మాటున ఆక్రమణ..పంచనామా కోసం వెళ్లిన రెవెన్యూ అధికారులను శనివారం రోజున మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బెదిరింపులకు గురి చేసినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు..పట్టణంలోని శనిగకుంట మత్తడి పేల్చివేతలో అతగాడు కీలక సూత్రధారి అయినా ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న అతనికి బీజేపీ పార్టీలోనే కీలక పదవిని కట్టబెట్టడం శోచనీయం..

# కొత్త ఉపాధి హామీ చట్టం పేదల హక్కులకే ముప్పు

మూమ్మాటికి రాజ్యాంగంపై దాడినే!

కూలీల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం. డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



దశాబ్దాల పోరాటాల త్యాగ ఫలితంగా కార్మికులు సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 (ఎంజిఎన్ఆర్ఇజిఎ)ను రద్దు చేసే ఉద్దేశంతో ప్రతిపాదించిన వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025' ( వి బి జి రామ్ జి ) ను వేంటనే రద్దు చేయాలని,కూలీలైన హక్కుదారుల పని హక్కులను కాలరాసి, ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా తీసివేసే విధంగా కేంద్రం ప్రయత్నం చేస్తుందని,ఇది మూమ్మాటికి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా చూడాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఆధివారం గజ్వేల్ మండల్ అనంత రావు పల్లి లో డిబిఎఫ్ ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పని హక్కులను హరించే ( వి బి జి రామ్ జి ) బిల్లును రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ బిల్లు ప్రతులను కూలీలతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ... కొత్త బిల్లులో పని దినాల సంఖ్యను ఏడాదికి 100 నుండి 125 రోజులకు పెంచారు. అలాగే దినసరి కూలీని రూ. 205 నుండి రూ. 240కి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల కల్పన, నీటి సంరక్షణ పనులకు ఈ బిల్లులో ప్రాధాన్యత ఇస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో ఈ నిబంధనల అమలు తీరుపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రధానంగా వ్యవసాయ పనులు జరిగే సమయంలో 60 రోజుల పాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయాలనే ప్రతిపాదన వివాదాస్పదమైంది.దీనిని 'అగ్రికల్చరల్ పాజ్' లేదా వ్యవసాయ విరామం అని పిలుస్తున్నారు. భూమి లేని నిరుపేద కూలీలు ఈ 60 రోజులు పని లేక ఆకలితో అలమటించే ప్రమాదం ఉందన్నారు. స్థానిక గ్రామ పంచాయతీల అధికారాలను కేంద్రం లాక్కోవడం,గతంలో గ్రామ సభలే తమ ఊరికి కావాల్సిన పనులను నిర్ణయించేవి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వమే ఎక్కడ ఏ పని చేయాలో, నిధులు ఎలా ఖర్చు చేయాలో నిర్ణయిస్తుందన్నారు.ఇది గ్రామ స్వరాజ్య స్ఫూర్తికి అలాగే సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో కూలీలు కిష్టవ్వ,బాలవ్వ,అర్జున్ రావ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్‌కి 10 కోట్లతో కాలేజీ మంజూరు



నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల అభినందన సభలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వెల్లడి గత 30 ఏళ్లుగా వెనుకబడిన డోర్నకల్ మున్సిపాలిటీకి అధిక నిధులు తెచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని మరిపెడ పట్టణం లోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన సర్పంచ్ ల అభినందన సభలో ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తెలిపారు. డోర్నకల్ అమ్మపాలెం మధ్యలో రాజు తండా గ్రామంలో దాదాపు నాలుగు ఎకరాల స్థలంలో పది కోట్లతో ఏటిసి కాలేజీ (అడ్వాన్స్ టెక్నాలజీ స్కిల్ డెవలప్మెంట్ కాలేజ్ ) మంజూరు అయిందని తెలిపారు. ఈ కాలేజీ వల్ల దాదాపుగా 300 మంది విద్యార్థులు ప్రతి సంవత్సరము టెక్నికల్ చదువులు చదువుకొని స్వశక్తితో ఎదుగుతారని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు కూడా వస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డోర్నకల్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తామని తెలిపారు. రామచంద్రనాయక్ సూర్యాపేటలో ఉన్న హైదరాబాదులో ఉన్న డోర్నకల్ కు ఏ విధంగా నిధులు తేవాలనే ఆలోచనతోనే రేవంత్ రెడ్డి చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతూ అహర్నిశలు శ్రమిస్తానని రామచంద్ర నాయక్ ఎక్కడున్నాడు అన్నది కాదు అభివృద్ధి బుల్లెట్టు దిగిందా లేదా అనేది ప్రజలు గమనించాలని తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నరసింహులపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఈరోజు నియోజక వర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో హైద్రాబాద్ లోని కెకె కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.రేవంత్ రెడ్డి ప్రజాపాలన పై నమ్మకంతో గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని , కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది అని తెలిపారు. పార్టీలో చేరిన వారు చెక్కపల్లి లింగారెడ్డి,వేల్పుల శరత్,కల్లేపల్లి రమేష్,శరత్ ఉన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు శ్రీకాంత్ గౌడ్, మల్లేశం యాదవ్, పొన్నాల పరుశురాం, శ్రీరామ్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్సయ్య పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ ఎన్నిక



కొడిమ్యాల : వాస్తవం

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో రెడ్డిసంఘం భవనంలో సభ్యులు ఆదివారం నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గోగురి తిరుపతి రెడ్డి ఉపాధ్యక్షులు గోగురి సతీష్ రెడ్డి మానేరు జగదీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా మందలగోపాల్ రెడ్డి, కోశాధికారిగా ఊట్కూరి మల్లారెడ్డి,స్టీరింగ్ కమిటీ సభ్యులు మానేరు ప్రవీణ్ రెడ్డి,మందల శ్రీకాంత్ రెడ్డి,ఊట్కూరి రవికాంత్ రెడ్డి,గోగూరి శ్రీనివాస్ రెడ్డి,పర్రెం సత్తిరెడ్డి కమిటీని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో రాణిస్తున్న మోజెస్ పాల్ రెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన కె. మోజెస్ పాల్ రెడ్డి అండర్ 14 క్రికెట్ లో తన సత్తా చాటుతున్నాడు. గౌతం మోడల్ స్కూల్ లో చదువుతున్న మోజెస్ పాల్ రెడ్డి కి క్రికెట్ పట్ల ఆసక్తి ఉండగా,ఆయన తండ్రి రెవరెండ్ కె. సుందర్ పాల్ ప్రోత్సహించి శిక్షణ ఇప్పిస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో పలు మ్యాచ్ లలో సత్తా చాటారు. ఇటీవల ఆస్ట్రేలియా లో జరిగిన అండర్ 14 క్రికెట్ పోటీలలో కూడా పాల్గొని ప్రతిభ కనబరిచారు.వారం రోజుల క్రితం ఘటకేసర్ లో జరిగిన అంతర్ రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీలలో పాల్గొని హర్యానా జట్టుపై 25 పరుగులు ఇచ్చి 5 వికెట్ లు తీశాడు.క్రికెట్‌లో రాణిస్తున్న మోజెస్ పాల్ రెడ్డి ని కుటుంబ సభ్యులు, స్నేహితులు,పలువురు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

కమలాపూర్ సమీపంలో

## కారు ప్రమాదంఇద్దరికి తీవ్ర గాయాలు

వాస్తవం : కాటారం



జయిశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం పరిధిలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.మంథని నుంచి మేడారం వైపు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు కమలాపూర్ సమీపంలో ప్రమాదానికి గురైంది.ప్రమాద సమయంలో కారులో మొత్తం ఐదుగురు ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో ఇద్దరికి తీవ్రగా యాలు అయ్యాయి.వారు తుమ్మల సౌజన్య (40),మంథని నివాసి,అలాగే టి.సునీత (10),సౌజన్య కుమార్తె,మంథని నివాసి.గాయపడిన వారిని వెంటనే హనుమకొండలోని చక్రవర్తి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోందని కాటారం ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

వాస్తవం : ఉప్పల్



నాచారం డివిజన్ హనుమాన్ నగర్ లో చాలా రోజుల నుండి భూగర్భ డ్రైనేజీ సమస్యలతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ కు పలుమార్లు బస్తివాసులు విన్న వించడంతో,ఏప్రిల్ మాసంలో డ్రైనేజీ నిర్మాణం కొరకు రూ,25 లక్షలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ద్వారా మంజూరు చేశారు.టెండర్ ప్రక్రియ పూర్తి చే సుకొని పైపులు తెప్పించే వరకు చాలా సమయం ప ట్టింది కార్పొరేటర్ ప్రత్యేక చొరవ తీసుకొని పనులు ప్రారంభించేందుకు పైపులు తెప్పించారు.విలేజి నిర్మాణ పనుల కొరకు రూ,25 లక్షలు మంజూరు చేయించి నందుకు కార్పొరేటర్ కు బస్తీ వాసులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని,తొందరలోనే డ్రైనేజీ నిర్మాణము పూర్తి కాగానే సిమెంటు రోడ్లు కూడా వేయి స్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,సుజాత,రవి, మ నోజ్,మల్లేష్,సుమిత్ర,నీలమ్మ,విజయ,దిలీప్,నజీర్,హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి యోగ,ధ్యానం చేయాలి

కమల శివ సాయి వెల్లడి

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



మహిళలు ఎన్నో మానసిక సమస్యలతో అనారోగ్యంతో సమస్యలను ఎదుర్కొంటారు. కాబట్టి ఇకపై అలాంటి సమస్యలను ఎదుర్కోనకుండా ఒక మంచి ఉద్దేశంతో మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనీప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆదివారం శివ సాయి గ్రూప్ సభ్యులకు ధ్యానం పై అవగాహన కల్పించారు. శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ జామల్ల మల్లారెడ్డి ఆదేశాలను పాటిస్తూ డైరెక్టర్ శ్రీమతి నాగుల కమల ఆధ్వర్యంలో స్థానిక పెద్దపల్లి బ్రాంచ్ శివసాయి ఆఫీస్ లోయోగా శిక్షణ,ధ్యానంపై కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో యోగ గురువులు పులకంటి సుజాత శివ సాయి ఎంప్లాయిస్ అందరికీ మెడిటేషన్ మరియు ప్రాణాయామాలు పై శిక్షణ ఇవ్వ డం జరిగింది. ఈ కార్యక్రమంలో షేర్ హోల్డర్ నాగు ల శ్రీధర్ గారు. బ్రాంచ్ మేనేజర్ దూడ సాయిప్రియ పాల్గొన్నారు.యోగా ద్వారా అనేక సమస్యల నుండి మాకు ఉపశమనం దొరికిందని మహిళలువెల్లడించారు.

# ముందస్తు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

ఇంటింటికి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ పంపిణీ

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో 2026 నూ తన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం ఇంటింటికి ఉచితంగా క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలందరికీ ముం దస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాది అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. సకాలం లో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరు కుంటూ, గతంలో కౌన్సిలర్గా పనిచేసిన కాలంలో వా ర్డు అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ, పద విలో ఉన్నా లేకున్నా ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముం దుంటానని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటిం చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని మీ ప్రేమ అనురాగం కలకాలం ఇలాగే ఉండాలని రానున్న రోజుల్లో సేవలను మరింత విస్తృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున 12 వ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు

# ట్రినిటీ సిబిఎస్ఈ విద్యార్థి ఎంపిక

అభినందించిన ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి



వాస్తవం :పెద్దపల్లి ఆర్ సీ

శనివారం నంది మేడారంలో పెద్దపల్లి అథ్లెటిక్ అసో సియేషన్ ఆధ్వర్యంలో క్రాస్ కంట్రీ పోటీలు జరిగి నాయి అందులో అండర్ 16 బాలుర విభాగంలో 2 కిలోమీటర్ల పరుగు పందంలో ఎ.రాజు కుమార్ మొ దటి స్థానం సాధించి ఈ నెల 2 వ తేదీన హైదరాబా ద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.వీరిని ట్రినిట్ విద్యాసంస్థల చైర్మన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి,ప్రిన్సిపల్ సబర్ ముఖర్జీ,వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ పర్మర్, పిటీలు అజయ్,మౌనిక, ఉపాధ్యాయులు అభినందించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగపేట

# గ్రామ సర్పంచ్ శ్రీనివాస్

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీజి

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి,పెద్దపల్లి శాసనసభ్యు లు విజయరమణ రావు చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షి తులై కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామ నూతనంగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ ఆకుల శ్రీనివాస్,ఉపసర్పంచ్ గోపాల్,వార్డు సభ్యులు శ్రీనివా స్,రాజు తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారి కి శివపల్లి గ్రామంలోని తన నివాసంలో కాంగ్రెస్ పా ర్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పెద్దపల్లి శా సనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంత రం పెద్దపల్లి జిల్లా జాగృతి జిల్లా నాయకులు,నియోజ కవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గూడె పు కిరణ్ గారు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : రుద్రంగి



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యాన చక్రవర్తుల పురుషోత్తమ గురుస్వామీ చే నిర్వహించిన మహా పడి పూజ మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితు లుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పా ల్గొన్నారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించగా తదుపరి స్వామి వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆది శ్రీనివాస్ వేడుకున్నారు.అయ్యప్ప స్వాములు ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించి,ఏకశిల పదునెట్టాం బడి జ్యోతి వెలిగించి,భక్తులకు దాతల సహకారంతో అ న్నప్రసాద వితరణ చేశారు.పడి మహోత్సవాన్ని విజ యవంతం చేసిన భక్తులకు,పరిసర గ్రామాలనుండి పా ల్గొన్న స్వాములకు,దాతలకు,గ్రామ ప్రజలకు సమితి స భ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు,నాయకులు,అ ధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేడే కొత్త సర్పంచ్ ప్రమాణ స్వీకారం

## ఎల్లారెడ్డిపేట అభివృద్ధికి సరికొత్త అధ్యాయం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట అభివృద్ధి ప్రస్థానంలో నేడు సరికొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది. మేజర్ గ్రామపంచాయతీ ఎల్లారెడ్డిపేట నూతన సర్పంచిగా ఎన్నికైన వారు నేడు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నూతన పాలనపై భారీ ఆశలు పెట్టుకున్నారు.గ్రామంలో ముఖ్యంగా నీటి సరఫరా, పారిశుధ్యత, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామంలోని 14 వార్డుల్లో నెలకొన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వాటిని ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే రోడ్డుకు అడ్డంగా ఉన్న డివైడర్లను తొలగించాలి, ఆక్సిజన్ ఇవ్వని పనికిరాని చెట్లను తొలగించాలంటూ వ్యాపారవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన నూతన సర్పంచ్, ఆ మాటను నిలబెట్టుకోవాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో చదువుకున్న నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాబు మేళా నిర్వహించాలని యువత కోరుతోంది. అలాగే మెయిన్ రోడ్డుపై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలనే అంశంపై గ్రామ పంచాయతీ తీర్మానం చేయాలని యువకులు విజ్ఞప్తి చేశారు.ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న మాంసం మార్కెట్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, మిగిలిన పనులను పూర్తిచేయాలని మాంసం వ్యాపారులు కోరు తున్నారు. అదేవిధంగా డైలీ కూరగాయల మార్కెట్, వీక్లీ మార్కెట్లను ప్రత్యేక స్థలంలో ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మొత్తంగా నూతన సర్పం చ్ నాయకత్వంలో ఎల్లారెడ్డిపేట సమగ్ర అభివృద్ధి సా ధించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు.



# అనుమాన స్పంద మృతి పోలీసు చర్యలు నెల క్రితమే దుబాయ్ నుండి వచ్చి నా మృతుడు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల రాజన్నపేట గ్రామానికి చెందిన ఏర్పుల నరసయ్య నెల రోజుల క్రితమే దుబాయ్ ను ండి వచ్చిన నరసయ్య శుక్రవారం పొలం నుండి ఇం టికి వచ్చిన అకస్మిత్తంగా. మృతి చెందాడు నిద్రలోనే గుండెపోటు తో మరణించాడని భావించినా కుటుంబ సభ్యులు . అంతక్రియలకు అం తక్రియలకు సిద్ధమ య్యారు. మృతిని పాడై తీసుకు వెళుతున్న గా మెడ భాగం నల్లగా ఉండడం గమని ంచిన కొందరు స్థాని కులు పోలీసులకు సమాచారం అందించారు. దీనితో పోలీసులు జోక్యం చేసుకొని అంత్యక్రియలో మధ్యలో నే నిలిపి మృతుని శివపరీక్ష కోసం ఆసుపత్రికి తర లించారు నరసయ్య మరణం పై అనుమానాలు వ్యక్తం నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ఇందులో భాగంగా మృతి భార్యను. అదుపులో తీసు కొని విచారిస్తున్నట్లు తెలుస్తుంది. ఇతని గుండెపోటు వల్ల జరిగే మరణమా లేక ఆత్మహత్య పోలీసులవిచా రణ సాగుతుంది. ఈ సంఘటన స్థానికులకు పెద్దగా చర్చకు దారి తీసింది.



# మంత్రి శ్రీధర్ బాబుకి పాలాభిషేకం చేసిన మూడు గ్రామాల ప్రజలు

వాస్తవం : మంథని

మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతారని నాయకులు పేర్కొన్నారు.మంథని మల్హర్ మధ్యగల మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి,అప్రోచ్ రోడ్డుకు రూ.203 కోట్ల నిధులు మంజూరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఈ రోజు వెంకటాపూర్,మల్లారం,అరెంద గ్రామాల ప్రజలు రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మంథని మండలములోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి,ఆరెంద,మల్లారం,వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామేరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు 203 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి మంజూరు చేయడం జరిగిందనీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు,నదిపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు



హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి,మంత్రి శ్రీధర్ బాబు మన మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నూతన సర్పంచులు, గ్రామాల ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచిని సన్మానించిన కాంట్రాక్ట్ వర్కర్స్ ఆర్జీ త్రీ ఏరియా వైస్ ప్రెసిడెంట్



వాస్తవం : రామగిరి

ఆదివారం ఆర్ జి త్రీ ఏరియాలోని సి-5 ఓ.బి కంపెనీలో పని చేసే కాంట్రాక్ట్ కార్మికుడు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పేయ్యాల సంధ్యారాణి,సురేష్,అక్కే పెల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా బారి మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా రామగిరి మండలంలోని ఐఎన్టీయూసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో సర్పంచ్ అభ్యర్థి కి సన్మానించిన కాంట్రాక్ట్ వర్కర్స్ ఆర్జీ త్రీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఉడుత శంకర్ యాదవ్,జనరల్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.


# మెపా" మంథని నియోజకవర్గం అధ్యక్షులుగా బియ్యని తిరుపతి ముదిరాజ్ ఎన్నిక

## నియామకం చేసిన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

వాస్తవం : రామగిరి

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం అధ్యక్షులుగా బియ్యని తిరుపతి ముదిరాజ్ ను నియమించినట్లు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ)" వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి ప్రయోజనాలు కాపాడటం కోసం "మెపా" నిత్యం కృషి చేస్తుందన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు బియ్యని తిరుపతి ముదిరాజ్ మాట్లాడుతూ.మెపా అభివృద్ధి తోపాటు ముదిరాజ్ జాతి బిడ్డల ఉన్నతికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్,రాష్ట్ర కమిటి బాధ్యులు,జి ల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్నికల అప్పుడే సమస్యలు గుర్తుకు వస్తాయా?

## నాయకుల వెంట సెక్యూరిటీగా మునిసిపల్ అధికారులు

## సీతారాం ధూళిపాళ





వాస్తవం : రాజేంద్రనగర్

గత కొన్ని సంవత్సరాలుగా దోమల బెడదపై ప్రజా ప్రతినిధులకు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల సమస్యలు నాయకులకు గుర్తుకువచ్చాయా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఏనాడు అధికారికంగా దోమల సమస్యలపై ఈ ప్రాంత ప్రజలను పలకరించని నాయకులు పనికట్టుకొని మరి ముందుకు రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. వాస్తవానికి ఐదు సంవత్సరాలకు పూర్వం మణికొండ మున్సిపల్ కౌన్సిల్లో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కనీస ఆలోచన కూడా నాయకులు తలపెట్టలేదని అన్నారు. ఈ సమస్యను కౌన్సిల్లో చర్చకు ఏనాడు పెద్ద మనుషులు తీసుకురాలేదని ఆరోపించారు. ప్రస్తుతం ప్రజలు ఆగ్రహించి నిరసన కార్యక్రమాలు తలపెట్టిన కారణంగా ముందుకు రావడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, దోమల బెడద గురించి ఏనాడు నాయకులు పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత తరుణంలో నెక్నాంపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాలలో నాయకులు పర్యటించడం ప్రజలను మభ్యపెట్టడమేనని పేర్కొన్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రస్తుతం నాయకుల వెంట సెక్యూరిటీగా రావడం సిగ్గుచేటని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్ట మీది నరేందర్, బొమ్ము ఉపేందర్ నాథ్, అందె లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, శ్రీధర్, ఆరిఫ్, భానుచందర్, మాల్యాద్రి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు

రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110




మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం,జనోదయ

తెలుగు దినపత్రికల

ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy





# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆట, పాటలు డ్యాన్సులతో మైమరిపించిన స్నేహితులు

వాస్తవం : తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చైతన్య భారతి ఉన్నత పాఠశాల ప 1989-19 90వ సంవత్సరం చెందిన, పూర్వపు విద్యార్థులు 35వ వార్షికోత్సవని పురస్కరించుకొని, ఊరి బయట గల రిసోర్స్ సెంటర్లో నాటి తీపి గుర్తులను, గుర్తు చేసుకొని ఒకరినొకరు మాట్లాడుకుని, నవ్వుతూ, తమ సాధక బాధలు, తమ పిల్లల విద్య, ఉద్యోగాల పలకరింపులతో, ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ, డాన్సులతో మైమరిపించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన డాక్టర్ నిర్మల్ కుమార్, డాక్టర్ రవి కుమార్, ముక్తార్ అహ్మద్, హేమ చందర్, సుధాకర్, బాలచంద్రు, శ్రీనివాస్, కోటి ,వినయ్ గోవిందు, ఎన్ వి రావు, కిరణ్, లక్ష్మీనారాయణ, షఫీ, శోభా రెడ్డి, రాధికా రెడ్డి, శారద, సునీత, దేవిక , సుధారాణి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహా పడిపూజలో పాల్గొన్న జూబ్లీహిల్స్ బిజెపి నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, వారి టీం



వాస్తవం : జూబ్లీహిల్స్

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అదివారం కేశవ్ మెమోరియల్ కళాశాలలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ను ఘనం గా నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు స్వాములకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్ వారి టీం. ఈ టీంలో ఉన్నవారిలో పులి రామ్మోహన్, బడుగు సతీష్, రామ్ దారి బాబు పాల్గొన్నారు అయ్యప్ప స్వామి పూజలో వేల సంఖ్యలో ప్రజలు అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు అయ్యారు.




# తోలు తీస్తం..

## ఇవాల్టి దాక కథ వేరు.. రేపట్నుంచి వేరు..



### కాంగ్రెస్ సర్కార్‌కు కేసీఆర్ వార్నింగ్

**హైదరాబాద్:** పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ అధినేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి మౌనంగా ఉన్నానని.. ఇక తప్పనిసరి పరిస్థితి అని బయల్దేరానని తెలిపారు. అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని ఎండగడ తానని పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామ గ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతా మని తెలిపారు. వాటికి తానే స్వయంగా హాజరవుతానని తెలిపారు. ప్రజా క్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గంతో కేసీఆర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తెచ్చిన పార్టీగా, ప్రధాన ప్రతిపక్షంగా తమపై రెండు బాధ్యతలు ఉన్నాయని తెలిపారు. మేం అడ్డం పొడువు మాట్లాడి, కారుకూతలు కూసి ఏదో చేస్తామంటే ఇక నడవదని అన్నారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. ప్రజల్లో ఎక్కడికక్కడ నిలబెడతామని అన్నారు.తొందరపడి ఏ పని చేయట్లేదని.. అక్కసుతో మాట్లాడట్లేదని కేసీఆర్ తెలిపారు. అనేక రకాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉందని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రాష్ట్రం మొత్తానికే ముప్పు వచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటు గోదావరి మీద చంద్రబాబు దోపిడీ చేస్తుంటే దాని మీద చప్పుడు లేదు.. ఇటు కృష్ణాలో పాలమూరు ఎత్తిపోతల మీద ఘోరం జరుగుతుంటే దీనిపైనా చప్పుడు లేదు.. మరి రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందని నిలదీశారు.



అందుకే ఈ పరిస్థితుల్లో నేనే స్వయంగా రంగంలోకి దిగాలని అను కున్నా అని స్పష్టం చేశారు. ఇవాళ మీటింగ్‌లో డిసైడ్ అయినమని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆయా జిల్లా నాయకులతో సమా వేశమై, కచ్చితంగా పెద్ద ఎత్తున గ్రామగ్రామాన సభలు పెడతాం.. కవులు, గాయకులను తట్టి లేపుతామని తెలిపారు.. అక్కడి ప్రజలకు జరిగే అన్యా యాన్ని జలదోపిడీని అరకట్టాలని మీడియాను కూడా విజ్ఞప్తి చేశారు.. ఇన్ని రోజులు ఒక రకంగా పోయాం.. ఇక తప్పేటట్లు లేదు.. తెలంగాణ కోసం ఎవరితో నైనా కొట్లాడతామని స్పష్టం చేశా రు. భయపడమని అన్నారు. రాష్ట్రా న్ని రక్షించుకోవాలని.. మా కండ్ల ముందే ఇంత దుర్మార్గం జరుగు తుంటే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉండాలని ప్రశ్నించారు.


# నీళ్ల కోసం.. కేసీఆర్ పోరుయాత్ర

### త్వరలో జిల్లా నేతలతో అధినేత కేసీఆర్ మీటింగ్



కృష్ణా జలాల సాధనతో పాటు దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై త్వరలో పోరుబాటకు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సన్నద్ధం అవుతున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఇదే విషయమే కేసీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండించారు. గత రెండేండ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి రాష్ట్ర హక్కులు సాధించుకోవడంతో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కృష్ణా నదిపై గతంలో బీఆర్ఎస్ సర్కార్ ప్రారంభించిన దక్షిణ తెలంగాణకు వరప్రదాయిని లాంటి ప్రాజెక్టులైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుతో పాటు దానికి అనుబంధంగా నల్లగొండలో 3.50 ల క్షల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంపైనా కాంగ్రెస్ ప్ర భుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది. రెండేండ్లలో ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభు త్వం పెద్దగా శ్రద్ధ పెట్టిన దాఖలాలు లేవు. అధికారంలోకి వచ్చాక మూడేండ్లలోనే ఎస్ఎల్బీసీ సొరంగమార్గం, డిండి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామని సీఎం తో పాటు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు సైతం పలుమార్లు ప్రకటించారు. ఈ నెల 6వ తేదీతో ప్ర భుత్వం అధికారం లోకి వచ్చి రెండేండ్లు పూర్తవుతున్నా నేటికీ ఈ ప్రాజెక్టుల విషయంలో పెద్దగా పురోగతి లేదు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పాలమూరు-రంగారెడ్డి అనుమతుల విషయంలోగానీ, జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ చొరవ కనిపించడం లేదు. కేవలం ఎస్ఎల్బీసీ సొరంగమార్గం పనులు ఆదరాబాదరాగా ప్రారంభించడంతో ప్రమాదం సం భవించి పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి నేటి వరకు మళ్లీ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు కదలలేదు. సమీక్షలు మిగులుతు న్నాయి తప్ప పనులు జరగడం లేదు. ఈ ప్రా జెక్టుకు సంబంధించి పలు అటవీ అనుమతులు సైతం రావాల్సి ఉంది.వీటిపైనా శ్రద్ధ పె ట్టిన దాఖలాలు లేవు. అందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇక రంగంలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. 'రెండేండ్ల పాటు ప్రభుత్వానికి గడువు ఇచ్చాం.. ఇక ప్రజల పక్షాన కొట్లాటకు సిద్ధం. నీటి హక్కులు కాపాడుకుంటాం. ప్రజల ప్రయోజనాలే మాకు ముఖ్యం. ఇక ప్రభుత్వంపై కొట్లాటకు సిద్ధం' అని ఆదివారం స్ప ష్టం చేశారు. గ్రామ గ్రామాన కదం తొక్కుతూ ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తామని వెల్లడించారు. ఇదే విషయమై మూడు నాలుగు రోజుల్లో ఉమ్మడి జిల్లా నేతలతో మీటింగ్‌లు పెట్టి స్పష్టత ఇస్తామన్నారు. దీంతో మరోసారి కేసీఆర్ నల్లగొండ జిల్లా నుంచి కృష్ణా జలాలపై పోరుకు సైరన్ ఊదనున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు.

## నేను చనిపోవాలని శాపాలు పెట్టడమే పాలసీ



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని విమర్శించారు. నన్ను దూషించడం, నేను చనిపోవాలని శాపాలు పెట్టడమే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానమని ధ్వజమెత్తారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడిన వారికి అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మంచి ఫలితాలను సాధించిందని పేర్కొన్నారు. అధికార పార్టీకి ఉన్న ప్రజా వ్యతిరేకత ఈ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని చెప్పారు. పార్టీని గెలిపించడం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గర్వంతో ఎగిరిపడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బీఆర్ఎస్ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏరోజు ఇలాంటి అహంకారపూరిత హింస ప్రయత్నాలు చేయలేదని కేసీఆర్ తెలిపారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలతో ఎలా వ్యవహరించాలో నేర్పుతున్నదని అన్నారు. గుడ్ల తీయడం, లాగులో తొండలు ఇడవడం వంటివి ఎలా చేయాలో చెబుతున్నదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన రెండేండ్లలో ఒ క్క కొత్త పాలసీని కూడా తీసుకు రాలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభు త్వం కొత్త పథకాలు ప్రకటించ కపోగా.. ఉన్నవాటిని కూడా ఆ పేందని అన్నారు. తీసుకొచ్చిన పాలసీ అంతా కూడా రియల్ ఎస్టేట్‌కు సంబంధించినదే అని పేర్కొన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు యూరియా రైతుల ఇంటికి, చేను వద్దకు డైరెక్ట్‌గా వచ్చేదని గుర్తుచేశారు.

### కేసీఆర్..దమ్ముంటే

# అసెంబ్లీకి రా..చర్చిద్దాం

**కేసీఆర్ కామెంట్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి**

**కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అధిక జలదోపిడీ**

**మూడు జిల్లాలకు మరణశాసనం రాసిందే కేసీఆర్**

**కేసీఆర్ ఆర్థిక ఉగ్రవాది..రాష్ట్ర ఆర్థిక స్థితిని కుప్పకూల్చారు**

**కేసీఆర్ పోవాలని కోరుకుంటున్నదే కేటీఆర్, హరీష్ రావు**

**కేసీఆర్ చావును నేనెందుకు కోరుకుంటా?**

**హైదరాబాద్, డిసెంబర్ 21:** రాష్ట్రంలోని నదీ జలాలపై చర్చిద్దామని.. అందుకోసం అసెంబ్లీకి రావాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే అత్యధికంగా జల దోపిడి జరిగిందని ఆయన విమర్శించారు. మూడు జిల్లాలకు మరణ శాసనం రాసిందే కేసీఆర్ అని ఆయన స్పష్టం చేశారు. పాలమూరు – రంగారెడ్డికి జూరాల నుంచి నీటిని తీసుకుంటే మన హక్కులు మనకు ఉండేవని ఆయన పేర్కొన్నారు.ఆదివారం తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ఎల్పీ సమావేశం అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పలు విమర్శలు సంధించారు. కేసీఆర్ వ్యాఖ్యలపై మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లకు అమ్ముడుపోయి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించారంటూ కేసీఆర్‌పై మండిపడ్డారు. 2026, జనవరి 02వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నదీ జలాల నిజాలపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి డీపీఆర్ సైతం సరిగ్గా సమర్పించ లేదని స్పష్టం చేశారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసిందే కేసీఆర్ అని గుర్తు చేశారు. గోదావరిలో 71% వాటా కోసం తాము కొట్లాడుతున్నామని వివరించారు. ఇంకా ప్రజలను మోసం చేయడానికి కేసీఆర్ సుయోధనుడిలాగా ఏకపాత్రాభినయం చేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఆర్థిక ఉగ్రవాది అని అభివర్ణించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆయన కుప్పకూల్చారంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ నిప్పులు చెరిగారు. నాలుగు రకాలుగా రూ. ఎనిమిది లక్షల కోట్లు అప్పులు చేశారని వివరించారు. దానిని తాము సరి చేస్తున్నామన్నారు. ప్రధాని మోదీ ఎరువు పంపించగానే కేసీఆర్ కోలుకొని బయటకు వచ్చారని పేర్కొన్నారు. కాళేశ్వరంపై విచారణకు సిబిఐకి అనుమతి ఎందుకు రావడం లేదంటూ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఐఏఎస్ సీనియర్ అధికారి అరవింద్ కుమార్‌పై విచారణకు డీఓపీటీ నుంచి ఎందుకు అనుమతి రావడం లేదంటూ సందేహం వ్యక్తం చేశారు.కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని.. ఆయన అసెంబ్లీకి రావాలని తాను కోరుకుంటున్నా నన్నారు. కేసీఆర్ పోవాలని కోరు కుంటున్నదే కేటీఆర్, హరీష్ రావు అని ఎద్దేవా చేశారు. వీళ్లిద్దరు కేసీ ఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలను కుంటున్నారని తెలిపారు. ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం కోసం కేటీఆర్ కొత్త బట్టలు కుట్టించుకున్నారని చెప్పారు.కేసీఆర్ పోయిన తర్వాత.. నా దారి నాదేనంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చెప్పకనే చెప్పాడని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. కేటీఆర్ ఐరన్ లెగ్ అని తేలిపోయిందంటూ ఎద్దేవా చేశారు. పార్టీ పగ్గాలు హరీష్ రావుకు అప్పగించాలనే వాదన బీఆర్ఎస్ పార్టీలో ప్రారంభమైందన్నారు. బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకుంటే రూ.5,300 కోట్ల పార్టీ ఆస్తులు తనకు దక్కుతాయని హరీష్ రావు చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ రోజు కేసీఆర్ మాట్లాడిన భాష ఆయన వయసుకు తగినది కాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన విసనకర్రతో ఇట్లంటే నేను ఈలపీటతో అట్లంట అని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆయన తండ్రి కుర్చీ కోరుకుంటుంటే.. హరీష్ రావు ఆయన చావు కోరుకుంటున్నాడని పేర్కొన్నారు. అయినా కేసీఆర్ చావును నేనెందుకు కోరుకుంటా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ఎదురు ప్రశ్నించారు. ఆయన చనిపోతే నాకేమీ వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ ఆసుపత్రిలో ఉంటే.. వెళ్లి పరామర్శించి వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు.



**నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి**

## వంగ రాజేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు



**వాస్తవం , నంగునూర్ డిసెంబర్ 21:**

నంగునూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గానికి వంగ రాజేశ్వర్ రెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఖానాపూర్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన బల్ల మల్లేశం , ఉప సర్పంచ్ గణపురం రమేష్ , వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా వంగ రాజేశ్వర్ రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బల్ల మల్లేశంని, ఉపసర్పంచ్ గణపురం రమేష్‌ని ,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను వంగ రాజేశ్వర్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ భివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మల్లేశం, వార్డు సభ్యులు శనిగరం రాజు, ఉడుత అనిత రమేష్, శ్రీకాంత్, రమణ రెడ్డి, కనకరాజు, మణి, హరిప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర గురుకులంలో విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన

**వాస్తవం, బెల్లంపల్లి, డిసెంబర్ 21:** బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయంలో ఆదివారం పీఎం శ్రీలో భాగంగా సోహన్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో దాగివున్న అంతర్గత ప్రజ్ఞను వెలికితీస్తూ 21 రకాల ప్రయోగాలను చేసి చూపించారు. ప్రయోగాల్లో మెలకువలు నేర్చుకున్న విద్యార్థులను ఆయా విభాగాల్లో 22 మందిని ఎంపిక చేశారు. వీరు హైదరాబాదులో జరిగే శిక్షణ అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వివరించాల్సి ఉంటుందని ప్రిన్సిపల్ ఆకిడి విజయసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి శిక్షణకు ఎంపికైన కెప్టెన్ రిషేంద్ర వర్మ, వైస్ కెప్టెన్ కర్రె సనత్ కుమార్, టీం లీడర్ పూజారి రితీష్ గౌడ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గోపి, ఉపాధ్యాయులు కొండ లరావు, దశరథం, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాజేశ్వర్, సభ్యులు భూపెల్లి మల్లేష్, ఉపాధ్యాయులు కమలాకర్, శ్రీకాంత్, మల్లికార్జున్, గణపతి, ప్రేమలతలు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో గ్రంథాలయాలు

**బాల చెలిమి ఫౌండేషన్ ద్వారా పిల్లలకు ప్రోత్సాహం**

**వాస్తవం, జైపూర్**

గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో గ్రంథాలయాలను బాల చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తూ పిల్లలకు సాహిత్యంతో పాటు పఠనాభ్యాసాన్ని ప్రోత్సహిస్తున్నారని జైపూర్ మండల విద్యాధికారి బి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 20 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటును చేపట్టారన్నారు. మంచిర్యాల జిల్లా నుండి ఇందారం ప్రభుత్వం పాఠశాలను ఎంపిక చేసి పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందించారని తెలిపారు. హైదరాబాదులోని హిమాయత్ నగర్ లోని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన గ్రంథాలయ ప్రారంభోత్సవాలలో భాగంగా స్థానిక పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు గోపగాని రవీందర్ పుస్తకాలను స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సెక్రటరీ డాక్టర్ రావి శారద, బాల చెలిమి సంపాదకులు డాక్టర్ మణికొండ వేద కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేషన్ ప్రొఫెసర్ ఎస్ రఘు, చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్, కన్వీనర్ గారిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

